# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 340, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -13 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


### అధికారం పోతే కొన్ని పార్టీలు
## తట్టుకోలేకపోతున్నాయి



జమిలి ఎన్నికలపై వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది ఉండదు

ఎన్నికల ఖర్చు కూడా ఆదా అవుతుంది

2లో

### దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చు..
## నిఘా సంస్థల హెచ్చరిక!

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు దిగొచ్చని హెచ్చరించాయి



డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని వెల్లడి

నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చు

## వనజీవి రామయ్య మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందన



2లో

గుండెపోటుతో కన్నుమూసిన వనజీవి రామయ్య

ఈ ఉదయం తుదిశ్వాస విడిచిన పర్యావరణ ప్రేమికుడు

### ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు
# సత్తా చాటాయి

### ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత

సెకండియర్ లో 83 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు




అమరావతి: ఏపీలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబరంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## కేటీఆర్ కు డీకే అరుణ సవాల్



- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో ఓ బీజేపీ ఎంపీకి సంబంధం ఉందన్న కేటీఆర్
- దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలని కేటీఆర్ కు డీకే అరుణ సవాల్
- రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ

2లో

### డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను
## గౌరవించింది బీజేపీ మాత్రమే!

అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం

60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు

ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టుకుని చేసినవే



అమరావతి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టుకుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. మిగతా..2లో

### ఐసీఐసీఐ బ్యాంకు ప్రకటన...
## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం



కంచ గచ్చిబౌలి భూములను తనఖా పెట్టినట్లు ప్రభుత్వం చెప్పిందన్న హరీశ్ రావు

కానీ తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ ప్రకటన విడుదల చేసిందని వెల్లడి

## విదేశీ కంపెనీలకు ఆహ్వానం

నూతన, వర్ధమాన రంగాలలో ఇందుకు పలు అవకాశాలు

ఆర్థిక పురోభివృద్ధి, సులభతర బిజినెస్ నిర్వహణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో దేశం వేగంగా ముందుకెళుతుంది



ఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారత్‌లో ఇన్వెస్ట్ చేయమంటూ ఆస్ట్రియన్ కంపెనీలకు తాజాగా ఆహ్వానం పలికారు. నూతన, వర్ధమాన రంగాలలో ఇందుకు పలు అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ఏర్పాటైన ఇండియా-ఆస్ట్రియా బిజినెస్ రౌండ్‌టేబుల్ సందర్భంగా భారత్‌లో పెట్టుబడి అవకాశాలను వినియోగించుకోవలసిందిగా మిగతా..2లో



2లో

### పశ్చిమబెంగాల్‌లో నిరసన సెగ..
### సీఎం మమతా విన్నపం ఇదే!

- ఎవరూ కూడా రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు చోటివ్వకండి
- ఇక్కడ ఏమైనా జరిగితే ఓవరాల్ గా నష్టపోయేది ప్రజలే
- అది ఏ వర్గమైనా, ఏ కులమైనా, ఏ మతమైనా ప్రజలే ఇబ్బంది పడతారు



2లో

### పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మకంగా మారిన 'వక్ఫ్' ఆందోళన

- ముర్షిదాబాద్‌లో ఆందోళనకారుల నిరసన
- నిమ్టిటా స్టేషన్‌లో ఆగివున్న రైలుపై రాళ్లదాడి
- పదిమంది పోలీసులు, ప్రయాణికులకు గాయాలు

### సన్నబియ్యం పంపిణీకి
# స్పందన అద్భుతం

10 ఏళ్ల బీఆర్ఎస్ హయాంలో పండని పంట కాంగ్రెస్ హయాంలో పడింది

గతంలో 2.8కోట్ల జనాభాకు దొడ్డు బియ్యం ఇచ్చేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేశారు

3.10కోట్ల మందికి సన్నబియ్యం ఇవ్వడానికి రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటాం



హైదరాబాద్: సన్నబియ్యం పంపిణీకి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో 2.8కోట్ల జనాభాకు దొడ్డు బియ్యం ఇచ్చేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేశారని, తాము 3.10కోట్ల మందికి మిగతా..2లో

### త్వరలో తెలుగు రాష్ట్రాల
## ముఖ్యమంత్రుల భేటీ?

- విభజన సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై చర్చలు జరపనున్నట్లు సమాచారం
- ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టాక 2024 జులైలో తొలిసారి ఇరువురూ భేటీ
- ప్రజాభవన్ లో జరిగిన ఈ సమావేశంలో విభజన సమస్యలపై చర్చలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సమావేశం కానున్నారని తెలుస్తోంది. విభజన సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై మిగతా..2లో



2లో

### 6 వేల మందిని రికార్డుల్లో చంపేసిన ట్రంప్ సర్కారు..!

- తాత్కాలిక పర్మిట్ తో అమెరికాలోకి వచ్చి తిరిగి వెళ్లకపోవడంతో నిర్ణయం
- పొమ్మన లేక కాదు వలసదారులను పొమ్మనే పొగబెట్టిన ట్రంప్
- రికార్డుల్లో మరణించినట్లు నమోదు.. సోషల్ సెక్యూరిటీ నెంబర్ రద్దు
- తమకు తాముగా అమెరికా విడిచి వెళ్లేలా చేయడమే ట్రంప్ ఉద్దేశం

### భూభారతి పోర్టల్ ప్రారంభంపె
## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..?

పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలి




ఈనెల 14న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా నూతన రెవెన్యూ చట్టం, పోర్టల్ ను ఆవిష్కరించేందుకు రెవెన్యూ శాఖ ఏర్పాట్లు

కొత్త చట్టం అమలు, నియమ, నిబంధనలపై అదేరోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం

హైదరాబాద్: ధరణి పోర్టల్ లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ పోర్టల్ ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ మిగతా..2లో

## రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...!

### రాష్ట్రపతికి బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు

- గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.
- రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన
- మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ
- తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను మిగతా..2లో




## చంద్రుడిపై మానవ వ్యర్థాలు..

- మంచి ఐడియా ఇస్తే రూ.25 కోట్ల ప్రైజ్ మనీ: నాసా ఆఫర్
- చైనాతో చేతులు కలిపిన జుకర్‌బర్గ్.. వేగు సంచలన ఆరోపణలు
- వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఐడియాలు ఇవ్వాలంటూ ఆహ్వానం

2లో

# వరి కోతలు ప్రారంభమై 20 రోజులు అవుతుంది. ధాన్యం కొనుగోలు సెంటర్లు ఎప్పుడు ప్రారంభిస్తారు...?

### ప్రభుత్వానికి ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ డిమాండ్..



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 12. పెద్దపల్లి జిల్లా చుట్టూ ప్రక్కల మండలాలలో వరి కోతలు ప్రారంభమై 20 రోజులు అవుతుంది ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం కాకపోవడం మూలంగా, ఆరుగాలం కష్టపడి చుక్క చుక్క నీరును వరి పొలాలకు పెట్టి పండించిన పంటను తుఫాన్ అకాల వర్షాల కారణంగా, వరి కోతలు ప్రారంభించిన రైతాంగానికి ప్రభుత్వ కొనుగోలు సెంటర్లు అందుబాటులో లేకపోవడం మూలంగా, దిక్కులేని గత్యంతరం లేని పరిస్థితుల్లో తక్కువ రేట్లకు రైస్ మిల్లర్లకు అమ్ముకుంటున్న దీనస్థితి రైతంగం అనుభవిస్తుందని, వెంటనే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్లు యుద్ధ ప్రతిపాదికన ప్రారంభం చేయాలని, మధ్య దళారీలు, బ్రోకర్లు రైతంగానీ నిలువు దోపిడీ చేయకముందే ప్రభుత్వం ఆయా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైసు మిల్లులలో ధాన్యం అడ్డగోలు కటింగులు పై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ తో వెంటనే విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. తక్కువ రేటుకు ధాన్యం రైస్ మిల్క్ చేరడం వల్ల రైతాంగం, గ్రామాలలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్లలో హమాలీ పనులు చేసి హమాలీ కార్మికులకు ఆర్థిక నష్టం జరుగుతుందని, వెంటనే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభం చేసి హమాలీ కార్మికులను రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కదారి సునీల్ డిమాండ్ చేసారు.

## బంగారు షాపు లో దొంగతనం చేసిన ముగ్గురు మహిళలు అరెస్ట్....




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 12. 23.మార్చ్.2025 నాడు మధ్యాహ్నం పెద్దపల్లి పైడ బజార్ లో గల సింధూర జ్యూవెలరీ షాప్ నందు కస్టమర్ లుగా ముగ్గురు మహిళలు వచ్చి షాపు నందు గల యజమాని యొక్క దృష్టి ఏమార్చి, 3 జతల వెండి పట్ట గొలుసులను దొంగలించుకొని వెళ్లగా అట్టి షాపు యజమాని అయిన, కట్ట శ్రీనివాస్ దరఖాస్తు పై తేది: 24.మార్చ్.2025 నాడు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయనైనది.కేసు దర్యాప్తు లో భాగంగా ఒక టీం ఏర్పాటు చేసి అట్టి ముగ్గురు నిందితులైన మొగుళ్ళపల్లి మండలానికి చెందిన ఇస్పెట్ గ్రామానికి చెందిన శనిగరపు పూలమ్మ , గుడిపాక రాధ, మాస్ అన్న పూర్ణ లుగా గుర్తించి, శనివారం వారిని పట్టుకోవడం జరిగినది. వారినుండి దొంగలించిన మొత్తం 10 గ్రాముల 3 జతల వెండి పట్టగొలుసులను రికవరీ చేయనైనది ఆని పెద్దపల్లి పోలీస్ లు తెలిపారు.

### పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని కలిసిన

## డీవీఎంసీ మెంబర్ బొంకూరి మధు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:రామగుండం:ఏప్రిల్ 12. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి డిసిపి (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) పుల్ల కరుణాకర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్దపల్లి డిసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధులు బొకే అందించి శాలువతో సన్మానించారు.జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు,ఎస్సీ ఎస్టీ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీసీపీ దృష్టికి తీసుకువెళ్లారు. డీసీపీని కలిసిన వారిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు తో పాటు, జిల్లా కో కన్వీనర్లు సంకెనపల్లి లక్ష్మణ్, భూపెల్లి ప్రసాద్, బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కట్కూరి, సందీప్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, పెద్దపెల్లి మండల అధ్యక్షులు బోసెల్లి నారాయణ, కమాన్ పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, జిల్లా సీనియర్ నాయకులు దాసరి రామస్వామి, వివిధ దళిత సంఘాల నాయకులు ముందయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫక్రుద్దీన్ సేవలు చిరస్మరణీయం! ఘనంగా సన్మానించిన ముస్లిం సోదరులు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని స్థానిక జామియా మసీదు మౌజన్ (దేవుని సేవకుడు) గా 14 సంవత్సరాలుగా సేవలందించిన ఫక్రుద్దీన్ ను స్థానిక జామియా మసీదులో పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జామియా మసీదులో గత 14 ఏళు ్లగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని ఆ అల్లా ఆయన శేష జీవితం ప్రశాంతంగా గడపడానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ముత్తవల్లి గా నియమింపబడ్డ ఇక్బాల్, మాజీ ముత్తావల్లిలు శంశోద్దిన్, అసిక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ ని క్రమబద్ధీకరించండి ఎంపీ సానా సతీష్ బాబుకి మాణిక్యంగొర్ల వినతి పత్రం



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) :రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని కాకినాడ వారి క్యాంపు కార్యాలయంలో కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్యం గొర్ల మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ కోసం గత ప్రభుత్వం హయాంలో యాక్ట్ 30 చేసి,జీ వో ఎం ఎస్ నెంబర్ 114 విడుదల చేశారని అయితే జనరల్ ఎలక్షన్ కోడ్ కారణంగా చిట్ట చివరి దశలో ఆగిపోయిందని ఎంపీ సానా సతీష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం పై తాను విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళతానని,అవసరమైతే స్వయంగా నారా లోకేష్ వద్దకు తీసుకెళతానన్నారు.మీకు న్యాయం చేసేందుకు నా వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ సానా ను మాణిక్యం సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గింజాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పశువుల తాగునీరు తొట్టె నిర్మాణ శంకుస్థాపన



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ప్రత్తిపాడు శాసనసభ్యురాలు. వరుపుల సత్యప్రభ రాజా ఆదేశములతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా లింగంపర్తి గ్రామంలో పశువుల తాగునీరు తొట్టె నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు



గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు. జనసేన నాయకులు పెంటకోట మోహన్ మండల తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు. ఎంపిటిసి అలమండ నాగు మరియు మండల ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది. లింగంపర్తి పంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ఠ

### అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివారెడ్డి



బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని రోటరీపురం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజారోహణం, మహా కుంభాభిషేక మహోత్సవాలు 2025 ఏప్రిల్ 9 నుండి 11 వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా వైభవోపేతంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు.ఈ ఉత్సవ కార్యక్రమం గ్రామస్తులు, భక్తజనులు, బంధుమిత్రుల సమక్షంలో ఆధ్యాత్మిక సంబరంగా నిర్వహించబడిందని తెలిపారు. ఆలయ నిర్మాణం %-% ఒక పుణ్య సంకల్పమని భావించి ఈ ఆలయంను ఆలూరు సాంబశివారెడ్డి తల్లిదండ్రులు శ్రీమతి అలూరు నారాయణమ్మ మరియు అలూరు సుంకి రెడ్డి స్మృతిగా నిర్మించబడిందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆలయ ప్రాణ



ప్రతిష్టలో భాగంగా ఆలయంలో మూడు రోజులపాటు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తొలి రోజు: 09.04.25 బుధవారం శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాల ఆరోహణంతో శుభారంభమై ఆగమ శాస్త్ర విధానాల ప్రకారం పూజా కార్యక్రమాలు, హెూమాలు, భక్తుల సమక్షంలో విగ్రహాల స్థాపన చేసారు. ఆలయమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా, గ్రామం మొత్తం శ్రీ రామ నామ స్మరణతో మార్మోగిపోయింది.రెండవ రోజు 10.04.25 గురువారంఉదయం క్షీరాధివాసం మరియు అభిషేక సేవలు సాంప్రదాయబద్ధంగా నిర్వహింపబడ్డాయి. రామాయణ పారాయణం, భక్తి సంగీత కార్యక్రమాలు రోజంతా ఆధ్యాత్మిక శోభను సమకూర్చాయిమూడవ రోజు 11.04.2025 శుక్రవారం రోజు మహోత్సవం యొక్క అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఉదయం 4:00 నుండి 6:00 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ఠ మరియు విమాన గోపుర ప్రతిష్ఠ చేయగా, ఉదయం 9:00 గంటలకు ధ్వజస్థంభ ప్రతిష్ఠ ఆగమ శాస్త్ర విధానాల ప్రకారం వేదపండితులు నిర్వహించారు. ఉదయం 10:00 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ద్వారా వేలాది మంది భక్తులకు ప్రసాదం ఆలయ సభ్యులు అందజేశారు. సాయంత్రం 6:00 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణోత్సవంను మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,వైస్సార్సీపీ ఎన్ ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి, వారి కుటుంబ సభ్యులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించడానికి ఆశేష భక్తజన సందోహం హాజరయ్యారు. 12.04.25 ఆదివారం రోజున శ్రీ సీతారామ, లక్ష్మణ ఆంజనేయ స్వాముల వారి గ్రామోత్సవం నిర్వహింపబడుతుందని, ఈ గ్రామోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## రామగుండం జనగామ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ త్రింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేక మహోత్సవం....

### సతి సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 12. పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని జనగామ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ త్రింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం పురస్కరించుకుని, పర్వదినాన శ్రీ త్రింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన కుటుంబ సభ్యులతో సహా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని



కోరుకుంటున్నాను ఆని ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.అంతేగాక, నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్.....!

### రాజ్యాంగ పరిరక్షణ అన్నది కేవలం ఒక నినాదం కాదు, ప్రతి భారత పౌరుడి బాధ్యత.....-ఎమ్మెల్యే ఏం.ఎస్.రాజ్ ఠాకూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 12. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపును మా నియోజకవర్గం,జిల్లా కాంగ్రెస్ శాఖ గట్టిగా స్వీకరించింది.ఈ సందర్భంగా రామగుండంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఏం.ఎస్.రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యువజన నాయకులు, ఎన్ఎస్ఐ నాయకులు, డివిజన్ ఇంచార్జిలు , ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాజ్యాంగ పరిరక్షణ అన్నది కేవలం ఒక నినాదం కాదు, ప్రతి భారత పౌరుడి బాధ్యత. అయితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం 'విభజించి పాలించు' తత్వంతో దేశాన్ని ముక్కలు చేస్తోంది. సామాన్యుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ ధనవంతులకే మద్దతు ఇస్తోంది. మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే చర్యలకు పాల్పడుతోంది.ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాటం చేయాలి. సమానత్వం, స్వేచ్ఛ, బంధుత్వం విలువలను కాపాడుకుంటూ, బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, మహిళ నాయకురాలు, వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి.....

### కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెనువెంటనే ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్....రామగుండం:ఏప్రిల్ 12.రాజీవ్ యువ వికాస్ తేదీని మరో 10 రోజులపాటు పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కింద రుణాలు మంజూరు చేయడం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం గత రెండు రోజులుగా సర్వర్ డౌన్ వల్ల పనిచేయకపోవడం మూలంగా అనేకమంది ఆశావాహులు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కావున మరో 10 రోజులు దరఖాస్తు తేదీని పొడిగించడంతోపాటు తహసిల్దార్ కార్యాలయాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెనువెంటనే ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ. తేదీ చివరి తేదీ ప్రకటించినప్పటికీ చివరి మూడు రోజులు ప్రభుత్వ సెలవులు కావడం, పదవ తారీకు నుండి సర్వర్ బిజీ వల్ల అప్లికేషన్ తీసుకోకపోవడం లాంటి అనేక ఇబ్బందులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. స్వరాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని భావించినప్పటికీ నిరుద్యోగశాతం పెరిగిందే తప్ప తగ్గలేదని ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయినప్పటికీ స్వయం ఉపాధి చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని, కానీ నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం మంజూరు అయినప్పుడే ఈ పథకం యొక్క ఫలితం కనిపిస్తుందని అన్నారు. అలాగే గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక కుటుంబాలు వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు అయి ఎవరి కుటుంబం వారుగా జీవిస్తున్నప్పటికీ రేషన్ కార్డులు లేక ఒక రేషన్ కార్డుకు ఒకరే దరఖాస్తు చేసుకోవాలని, నిబంధనతో మిగతా కుటుంబ సభ్యులు అనర్హులుగా మారుతున్నారని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా వాదంతో ఆలోచించి, రేషన్ కార్డుకు ఒక్కరు అనే నిబంధనను సడలించి పెళ్లిళ్లు చేసుకొని వేరే కుటుంబముగా జీవిస్తున్నటువంటి ఆ కుటుంబ పెద్దను రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హుడిగా చూస్తే అనేక కుటుంబాలు లాభపడే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## అర్కతల గ్రామాన్ని ఆదర్శంగా చేయడమే నా లక్ష్యం మాజీ సర్పంచ్ వడ్డె రాములు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట మండల పరిధిలోని అర్కతల గ్రామాన్ని ఆదర్శంగా చేయడమే నా లక్ష్యం అన్నారు. మాజీ సర్పంచ్ వడ్డె రాములు అర్కతల గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా నేను ఉంటానని గ్రామాన్ని ఆదర్శంగా ఇద్దరమే నా లక్ష్యం అన్నాడు మాజీ సర్పంచ్ రాములు గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా ఉండాలి గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా వరకు వస్తే సాధ్యమైనంత వరకు వారి కోరికలు తీర్చడమే నా లక్ష్యం గ్రామంలో గత 6 సంవత్సరాల నుండి గ్రామంలో ఇలాంటి సమస్యలు ఇబ్బందులు ఉన్న తీర్చిన ఘనత పూర్తిగా సమస్యలు తీర్చి దిద్దన ఎన్న లక్ష్యం అని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు పూర్తిగా 90 శాతం పనులు పూర్తి చేశాను అన్నాడు. గ్రామంలోని వారందరూ నా కుటుంబ సభ్యులు నాఆత్మబంధువులు వారికి ఎలాంటి సమస్యలు ఉన్న పూర్తిగా బాధ్యత నాది అంటున్నా మాజీ సర్పంచ్ వడ్డె రాములు నేను నా జీవితం లో నేను ఉన్నంతవరకు దీ ద్దడ మే నా లక్ష్యం గ్రామంలో ఉన్నంతవరకు గ్రామం ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటాను ప్రతి ఇంటిలోని పేద రైతు బిడ్డల కుటుంబాల వారి పెళ్లిలకు ఆర్థిక సహాయం తప్పకుండా అందిస్తానని ఆయన అన్నారు. అర్కతల గ్రామా ప్రజలకు నా జీవితాంతము వారికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం -13 -ఏప్రిల్-2025

# శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవలో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) :హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు అనంతగిరి బండభావి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన స్వామివారి పల్లకి సేవా మరియు ప్రత్యేక పూజ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు పాల్గొనడం జరిగింది. అనంతరం వికారాబాద్ పట్టణంలోని కొత్త గంజ్, హనుమాన్ ఆలయంతో పాటు పాత గంజ్, శివరాం నగర్ కాలనీ, ఎన్నెపల్లి గ్రామ పరిధిలో గల హనుమాన్ ఆలయాలలో జరిగిన స్వామివారి పల్లకి సేవా మరియు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న చైర్ పర్సన్ దంపతులు.. వికారాబాద్ మున్సిపల్ మరియు పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.



# పొన్నూరులో యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా..







పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో అక్రమంగా మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. కాకుమాను మండలం తెలగాయాపాలెం గ్రామ శివారు నుండి పొన్నూరు పట్టణంలో వివిధ ప్రాంతాలకు మట్టి తరలిస్తున్నారు. యదేచ్ఛగా మట్టిని తరలిస్తున్న సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇతర మండలాల నుండి పొన్నూరు ప్రాంతంలో మట్టి తరలించటంపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి, పగలు తేడా లేకుండా మట్టి తరలించటంపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు. పెద్ద పెద్ద టర్బో లారీలలో మట్టిని తరలించటంతో వల్లభరావు పాలెం , కసుకర్రు గ్రామాల ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న రోడ్లు పూర్తిగా పాడైపోతే ప్రయాణానికి తీవ్ర ఆటంకం కలుగుతుందని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గతంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న టర్బో లారీలను నండూరు గ్రామస్తులు అడ్డుకోవటం గమనార్హం. ఇప్పటికైనా పోలీసు ,రెవెన్యూ అధికారులు అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీల పై చర్యలు తీసుకోనీ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# 25 డివిజన్ కెసిఆర్ కాలనీ లో గుమ్మడి రవి ఆధర్యం లో ఘణంగా హనుమాన్ జయంతి వేడుకలు.... ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజ్ ఠాకూర్...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 12.25 డివిజన్ కెసిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ గుమ్మడి రవి ఆధర్యం లో ఘణంగా హనుమాన్ జయంతి వేడుకలు జరగాయి. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ హనుమాన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని రామగుండం ప్రాంతంలోని పలు దేవాలయాలను సందర్శించారు.అలాగే 25వ. డివిజన్ కెసి ఆర్ కాలనీ, పద్మావతీ కాలనీ లోని హనుమాన్ ఆలయం లో భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్న ఆయన, రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని హనుమంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకుర్ మాట్లాడుతూరామగుండం ప్రజలపై ఆంజనేయ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించి, ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఇందులో గుమ్మడి రవి, దాసరి సంబమూర్తి-ఉమాదేవి, చింతల రాజిరెడ్డి,పద్మావతి కాలనీ పెద్దలు, కె సి ఆర్ కాలనీ పెద్దలు, టీచర్ కాలనీ పెద్దలు, స్థానిక కార్పొరేషన్ డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎద్దుల సుబ్బరాయుడు, చమర్తి జగన్ మోహన్ రాజు



నందలూరు,(జనం రిపోర్టర్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా ఒంటిమిట్టలో నిన్న జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని మండలానికి చెందిన మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాజంపేట నియోజకవర్గం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, ఎద్దుల విజయసాగర్ లు మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, అభివృద్ధిపై వివరించినట్లు తెలిపారు.

# రోడ్డుకు అడ్డంగా లారీలు.. అవస్థలు పడుతున్న ప్రజలు.



పొన్నూరు ఏప్రిల్ 12 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎస్ పి పి రోడ్డులో నిత్యం లారీలు ప్రయాణించటంతో పాదాచారులతోపాటు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ప్రస్తుతం అపరాల వ్యాపారం కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాపారులు సమయపాలన పాటించకుండా రాత్రి పగలు తేడా లేకుండా పెద్దపెద్ద వాహనాలు లోడింగ్ అన్ లోడింగ్ కు ఈ రహదారిలో కి రావటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వివిధ పనుల నిమిత్తం ఈ రహదారి నుంచి ప్రయాణించే ప్రజలు కు ఈ రహదారిలో ప్రయాణించాలంటే ప్రాణ సంకటంగా మారింది. గతంలో అర్బన్ పోలీసులు ఈ రహదారిలో పెద్దపెద్ద వాహనాల రాకపోకలు కట్టడి చేశారు.ప్రస్తుతం పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇలా ప్రతిరోజు ఈ రహదారిలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అర్బన్ పోలీసులు చర్యలు చేపట్టి ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా చూడాలని కోరుతున్నారు

# విజ్ఞాన్ ప్రవేశపరీక్ష వీశాట్2025 ఫేజ్1 ఫలితాలు విడుదల.




పొన్నూరు(జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గరలోని దేశ్‌ముఖి సమీపంలోని విజ్ఞాన్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్, ఫార్మా%-%డీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్%-%2025 ఫేజ్%-%1 (విజ్ఞాన్ స్కోలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా వీశాట్%-%2025 ఫేజ్%-%1 ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ వీశాట్%-%2025 ఫేజ్%-%1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించామన్నారు. ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు చెప్పారు. 85 శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం, పరిశోధనల్లో సత్తా చాటుతుండటంలాంటి అరుదైన విజయాంశాల వల్లనే విద్యార్థులు, తల్లిదండ్రులకు తమ యూనివర్సిటీపై ఆదరణ మరింత పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వీశాట్%-%2025 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడియట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుంటామని పేర్కొన్నారు. వీశాట్‌లో 1 నుంచి 50 లోపు ర్యాంకులు సాధించిన వారికి 50% స్కాలర్‌షిప్, 51 నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25% స్కాలర్‌షిప్, 201 నుంచి 2000లోపు ర్యాంకులు సాధించిన వారికి 10% స్కాలర్‌షిప్‌ను నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తామని వెల్లడించారు. గుంటూరు, హైదరాబాద్ క్యాంపస్ యూనివర్సిటీలో ప్రవేశాల కోసమై ఏప్రిల్ 16 నుంచి 20 వరకు మొదటి కౌన్సిలిగ్ నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇంటర్‌లో 970కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 950 నుంచి 969 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్స్, 920 నుంచి 949 మార్కులు సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామని తెలియజేసారు.జేఈఈ మెయిన్స్‌లో 95కి పైగా పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 75% స్కాలర్‌షిప్, 89 నుంచి 94.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 80 నుంచి 88.9% పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్, 70 నుంచి 79.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు.ఈ నెల 16 నుంచి 20వ తారీఖు వరకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, ఫార్మా%-%డీ బీఎస్సీ అగ్రికల్చర్ సైన్స్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను ప్రారంభిస్తున్నామని తెలియజేసారు. వీశాట్ ఫేజ్%-%2 ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 13 నుంచి 30వ తారీఖు వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు. లిలితొలి పది ర్యాంకులు వీరికే...విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్‌లో తొలి పది ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. వీశాట్2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యార్థుల సెల్‌ఫోన్లకు ర్యాంకులు వివరాలను పంపిస్తామని తెలియజేసారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు..1. కే.రవితేజ ( అనంతపురం)2. నాగేండ్ల సస్వత్ ప్రణయ్ ( నరసరావుపేట)3. ఆర్.సాయి తేజ ( వరంగల్)4. కే.మహేష్ ( విశాఖపట్నం)5. కే. ప్రియతం కార్తీక్ ( విజయవాడ)6. ఏ. సాయి సంతోష్ రామ్ ( ఏలూరు)7. కొప్పుల హర్షిల్ ( క్రిష్ణ జిల్లా)8. ఏ. దేవి శ్రీ చరిత్ ( మార్టూరు)9. షేక్ సమీర్ బాబు ( గుంటూరు)10. యూ. డోలామణి సత్య నాగ శంకర్ ( రాజోలు, ఈస్ట్‌గోదావరి జిల్లా)ప్రపంచస్థాయి వసతులువిజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ విద్యార్థులను ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, టీసీఎస్‌లతో తమకు అంశాల వారీగా ప్రత్యేక అవగాహన ఒప్పందాలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ యూనివర్సిటీలతో పరస్పర ఒప్పందాలు ఉండటం వల్ల తమ విద్యార్థులను అంతర్జాతీయ పోటీకి ధీటుగా తయారు చేస్తున్నామని తెలిపారు. అందుకే తమ విద్యార్థులు అంతర్జాతీయ కంపెనీల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్, డెప్యూటీ రిజిస్ట్రార్, డైరక్టర్ అడ్మిషన్స్ అప్పారి గౌరీశంకర్‌రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి, ధారూర్, వికారాబాద్ మండలాలలో రూ. 173 కోట్ల విలువైన రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, సంక్షేమ పథకాల కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా (జనం రిపోర్టర్) :పరిధిలోని దారుల్ కోటిపల్లి మండల పరిధిని వివిధ గ్రామాలలో సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు.స్పీకర్ ప్రసాద్ కుమార్ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు కోట్ పల్లి మండలం బార్వాద్ మగ్దుల్ తండాలో రూ. 1.50 కోట్ల ఎస్టి ఎస్డిఎఫ్నిధులతో బిజీ రోడ్డుకు శంకుస్థాపన. ధారూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి పూజ. ధారూర్ మండలం గురుదొట్లలో రూ. 3.20 కోట్ల నిధులతో గురుదొట్ల తాండ నుండి టేకుల గడ్డ తాండా వరకు వీటిరోడ్డుకు శంకుస్థాపన.ధారూర్ మండలం మైలారంలో రూ. 2.40 కోట్ల నిధులతో మైలారం నుండి మైలారం తాండా వరకు రోడ్డుకు శంకుస్థాపన.ధారూర్ మండలం నాగారంలో రూ. 90 కోట్ల నిధులతో నాగారం- వికారాబాద్ రోడ్డు విస్తరణకు శంకుస్థాపన.వికారాబాద్- పరిగి రహదారి నాలుగు వరుసలగా విస్తరణకువికారాబాద్ మున్సిపాలిటి మద్గుల్ చిట్టెంపల్లి వద్ద వికారాబాద్ సెక్షన్ కు సంబంధించి రూ. 77 కోట్ల నిధులతో శంకుస్థాపన.వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 42 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ % షాదీముబారక్ చెక్కుల పంపిణీ.ఈసందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను.గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నియోజకవర్గంలో రోడ్లు అద్వాన్నంగా అయ్యాయి. కొత్తగా ఒక్క రోడ్డు వేయలేదు. ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక ముందుగా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాను. పంచాయతీ రాజ్ రోడ్లు, రాష్ట్ర రహదారులకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నాను. గత ఏడాది కాలంలోనే వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి, విస్తరణకు సుమారు 270 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభించాంగత ప్రభుత్వం తాండాలను పట్టించుకోలేదు, రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. వారి ఇబ్బందులు తొలగించడానికి నిధులతో ప్రతి తాండాకు బిటి రోడ్లను వేయిస్తున్నాను.



# వికారాబాద్ నియోజకవర్గంలో 173 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసన గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (జనం రిపోర్టర్)తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కోట్ పల్లి, దారూర్, వికారాబాద్ మండలంలో పర్యటించి నూతనంగా రోడ్లు, రోడ్ల విస్తరణ పనులకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా దారూర్ ఎంపీడీవో కార్యాల ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు కు శంకుస్థాపనతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కోట్ పల్లి మండలం బార్వాద్ తాండా, మద్గుల తండా వరకు కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే బి.టి. రోడ్డు పనులకు, దారుర్ మండలం గురుదొట్ల నుండి టేకులగడ్డ తండా వరకు 3 కోట్ల 20 లక్షలు, మైలారం నుండి మైలారం కొత్త తాండా వరకు 2 కోట్ల 40 లక్షలు ఎస్టిఎస్డిఎస్ఎఫ్ నిధులతో చేపట్టే రోడ్డు పనులకు శంకుస్థాపన అదేవిధంగా ఆర్ అండ్ బి నిధులతో నాగారం నుండి వికారాబాద్ వరకు 90 కోట్ల నిధులతో, వికారాబాద్ నుండి పరిగికి (మద్గుల్ చిట్టంపల్లి వద్ద) వరకు 77 కోట్ల నిధులతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులకు స్పీకర్ శంకుస్థాపన గావించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో నియోజకవర్గంలో రోడ్లు అద్వాన్నంగా అయ్యాయని. కొత్తగా ఒక్క రోడ్డు వేయలేదని దీనివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక ముందుగా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, పంచాయతీ రాజ్ రోడ్లు, రాష్ట్ర రహదారులకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నానని తెలిపారు. గత ఏడాది కాలంలోనే వికారాబాద్ నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి, విస్తరణకు సుమారు 270 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభించామని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం తాండాలను విస్మరించిందని, రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. వారి ఇబ్బందులు తొలగించడానికి ఎస్టిఎస్డిఎఫ్ నిధులతో ప్రతి తాండాకు బిటి రోడ్లను వేయిస్తున్నాననీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ నెంబర్ జాఫర్, హౌసింగ్ ఇ.ఇ. కృష్ణయ్య, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, తహసిల్దారులు లక్ష్మీనారాయణ, సాజిదా బేగం, ఎంపీడీవో నరసింహులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## టీ, నర్సాపురం లో గావ్ చలో కార్యక్రమం



టీ,నర్సాపురం:ఏ(జనం రిపోర్టర్) :పోలవరం నియోజకవర్గంలోని టి. నరసాపురం మండలం, వెలగపాడు పంచాయతీలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంస్థాగత కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన "గావ్ ఛలో (పల్లెబాట)" ఈ కార్యక్రమం బీజేపీ యొక్క గ్రామీణ స్థాయి కార్యక్రమాలను బలోపేతం చేయడానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఉద్దేశించినదిగా గ్రామస్థాయిలో ప్రజలతో సంబంధాలు బలపరచడం, స్థానిక సమస్యలను అర్థం చేసుకోవడం వంటివి అన్నారు కార్యక్రమంలో భాగంగా ముందుగా స్థానిక హనుమాన్



దేవాలయం లని శుభ్రపరిచడం స్థానికులు తో ముచ్చట్టించడం ఉపాధిహామీ కూలీలు సమస్యలు అంగన్వాడీ సెంటర్ పరిశీలన, ఆరోగ్యకేంద్రం ల పరిశీలన చెయ్యడం జరిగిందని తెలిపారు, ఏలూరు జిల్లా బీజేపీఅధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆదేశాలు మేరకు జిల్లా అతిథులుగా ఏలూరు బీజేపీ జిల్లా కార్యదర్శి జట్లా రాంబాబు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అడపా శోభరాణి మండల అధ్యక్షుడు దామిశెట్టి సాయి విశ్వనాథ్,మండల ప్రధాన కార్యదర్శి,అడపా వెంకట్రావు, పీవీఎస్ఎస్ రామలింగేశ్వరరావు,జి, రవీంద్ర చిక్కుళ్ల,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడపడం నేరం చట్టపరమైన చర్యలు తప్పవు.

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.



వరంగల్ మమద్యం సేవించి వాహనం నడపడం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో మద్యం సేవించి సదరు వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత నెల రోజుల్లో ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 3029 కేసులు నమోదు కాగా, ఇందులో 53 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధించగా, మరో 15మంది వాహనదారులకు సామాజిక సేవ చేయాలంటూ కోర్టు తీర్పు నివ్వగా, 15లక్షల 72వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని ఇకన్నైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎదురు కాల్పులు?



, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, చత్తీస్ గడ్, ఏప్రిల్ 12 :(జనం రిపోర్టర్) :ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ బీజాపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.జిల్లా నేషనల్ పార్క్ ఏరియా అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. ఇంకా పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందే అవకాశం ఉందని, ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇంద్రావతి టైగర్ రిజర్వుడు ఫారెస్టులో మావోయిస్టులు ఉన్నట్లు నిర్థిష్టమైన సమాచారంతో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసు పడడటంతో వారి మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. మధ్యాహ్నం వరకు రెండు వైపులా అడపాదడపా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారని తెలిసింది. గాయపడిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## వనజీవి రామయ్య మరణంపై కేసీఆర్ కీలక ప్రకటన..!!





సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మర్చి 12:(జనం రిపోర్టర్) :వనజీవి రామయ్య మరణంపై కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు అన్నారు. తెలంగాణ, ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందని వెల్లడించారు కేసీఆర్.వనజీవి మరణం పట్ల కేసీఆర్ సంతాపం తెలిపారు. పచ్చదనం పరిరక్షణకోసం వనజీవి కృషిని స్మరించుకున్న కేసీఆర్ పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు.వృక్షో రక్షతి రక్షితః " అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదని అన్నారు.మొక్కల పెంపకం కోసం వనజీవి గా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణ కోసం సాగిన మానవ కృషిలో వనజీవి గా వారు చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణ కు హరిత హారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య గారు అందించిన సహకారం గొప్పదని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.

# ఏప్రిల్ 14 నుంచి తెలంగాణ భూ భారతి..!!

### దశల వారీగా అమలు చేయనున్న ప్రభుత్వం
### ఆరు మాడ్యుల్స్తో సులభంగా ఉండేలా కొత్త వెబ్సైట్
### చాట్బాట్తో పాటు ప్రత్యేక యాప్ ఏర్పాటుకు కసరత్తు




, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మర్చి 12:(జనం రిపోర్టర్) :కొత్త భూ భారతి చట్టం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి అమల్లోకి రానున్నది.ఈమేరకు తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్, 2025 ఆవిష్కరణకు డేట్ ఫిక్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రొవిజన్స్‌తో కొత్త పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. శిల్ప కళావేదికగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్లను సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ ఆదేశించారు.కొత్త భూ భారతి చట్టం ఒకేసారి అమల్లోకి రావడం లేదు. ఫేజ్ల వారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. మొదటి ఫేజ్ ను ప్రారంభించేందుకు అటు రెవెన్యూ, ఇటు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ధరణిలో 33కు పైగా మాడ్యూల్స్ ఉండగా, భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్‌తో సమస్యలను సులభంగా పరిష్కరించేలా కొత్త వెబ్సైట్ రూపొందించింది. దీంతో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండానే అప్లికేషన్లు పెట్టుకునే అవకాశం లభించనున్నది. ధరణి పోర్టల్ స్లోగా ఉండటంతో పాటు యూజర్ ఫ్రెండ్లీగా లేదు. దీంతో యూజర్ ఫ్రెండ్లీ భూ భారతిని తీసుకురావడమే కాకుండా.. వెబ్ పోర్టల్ స్పీడ్ను పెంచారు. ఇక అప్పీళ్ల వ్యవస్థ కూడా అందుబాటులోకి రానున్నది. భూ భారతి చట్టంలో తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో అప్పీల్ వ్యవస్థ ఉంది. ధరణిలో ఏం రిజెక్ట్ చేసినా కోర్టులపై ఆధారపడాల్సి వచ్చేది. భూ భారతిలో జిల్లా స్థాయిలోనే అప్పీల్ వ్యవస్థ పెట్టారు. దీంతో రైతులకు సమయం, ఖర్చు ఆదా కానున్నది. గతేడాది డిసెంబర్లో అసెంబ్లీ, కౌన్సిల్లో భూ భారతి బిల్లుకు ఆమోదం లభించింది. గవర్నర్ జనవరి 3వ తేదీన ఆమోదించగా.. జనవరి 20వ తేదీన ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. భూ భారతి పోర్టల్, భూధార్ విధానం, కొత్త పహాణీ వ్యవస్థతో రైతుల సమస్యలు పరిష్కారమై, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రానున్నాయి.డౌట్స్ క్లియర్ చేసుకునేందుకు చాట్బాట్భూ భారతి పోర్టల్లో ఒక చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీంతో పాటు ఒక ప్రత్యేక యాప్ను కూడా తీసుకురావాలని.. ఇందులో ఎం వ్యాలెట్ మాదిరి ప్రతి రైతు వారికి సంబంధించిన వివరాలను టెంపరరీ భూధార్ నంబర్తో కలిగి ఉండేలా తీసుకువస్తున్నారు. ఇక చాట్బాట్లో భూ భారతి పోర్టల్లో ఏదైనా డౌట్ క్లియర్ చేసుకోవాలన్నా చాట్ బాట్ ఉపయోగపడనుంది. ఏ సమస్యకు ఏ అప్లికేషన్ పెట్టుకోవాలి? ఎలాంటి డాక్యుమెంట్లు అవసరమో కూడా చెప్పనున్నది. చాట్‌బాట్ భూ భారతి చట్టం ప్రయోజనాలను, హక్కులను సరళంగా వివరిస్తూ, రైతులను చైతన్యం చేయనున్నది. చాట్‌బాట్ తో రైతులతో పాటు ప్రభుత్వానికి కూడా ఎన్నో ప్రయోజనాలు అందనున్నాయి. తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో సమాచారం కోసం వచ్చే రైతుల రద్దీ తగ్గుతుంది. అధికారుల వర్క్‌లోడ్ తగ్గి, వేగంగా సమస్యలు పరిష్కారం అవుతాయి. పైగా, పోర్టల్ సాంకేతిక సమస్యలను చాట్‌బాట్ గుర్తించి, అధికారులకు నివేదిస్తూ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

# అంబేద్కర్ జయంతిలను జరుపుకోవడం కాదు ఆయన పోరాటాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



(జనం రిపోర్టర్) :కుల, మత ఆధారిత అసమానతలను నిర్మూలించడంలో ఆయన చేసిన పోరాటాలకు నివాళిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని. ఏప్రిల్ 14న(1891 ఏప్రిల్ 14 1956 డిసెంబర్ 06) ఆయన జన్మదినం సందర్భంగా జరుపుకుంటారు. 2015 నుండి దీనిని భారతదేశంలో అధికారిక సెలవుదినంగా ప్రకటించారు. న్యూఢిల్లీలోని భారత పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించడానికి రాష్ట్రపతి, ప్రధానమంత్రితో సహా దేశంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు పాల్గొంటారు. సమాజంలో తమ అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషికి దళిత వర్గానికి చెందిన ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతారు.రాజ్యసభ సభ్యుడైన భారతీయ రాజకీయ నాయకుడు అంబేద్కర్ లోక్‌సభలో కూడా స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నించారు.భారతదేశంలో అంబేద్కర్ జయంతిఅంబేద్కర్ జయంతి లేదా భీమ్ జయంతిని ఏప్రిల్ 14 న జరుపుకుంటారు . స్వతంత్ర భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరిగా గుర్తింపు పొందిన వ్యక్తి జన్మదినం, కులం మరియు మతం ఆధారంగా దేశ పౌరులలో ఉన్న అసమానతలను నిర్మూలించడానికి పోరాడారు. అంబేద్కర్ జయంతిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటారు.స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛ ,సమానత్వాన్ని ఆస్వాదించగలిగే ఉత్సాహవంతులైన దళితులు దురాగతాల నిరోధక చట్టం అమలు చేసినప్పటి నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచ మేధో సంపత్తి సంస్థ ) ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అంబేద్కర్ జయంతిని ఒకసారి జరుపుకున్నారు. భారతదేశం వెలుపల భారత మిషన్లు మరియు పోస్టులు నిర్వహించిన కార్యక్రమాల శ్రేణితో అంబేద్కర్ జయంతిని అధికారికంగా భారతదేశం వెలుపల కూడా జరుపుతారు.బాల్యములో అంబేద్కర్ సమస్యమెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ బాల్యం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు. వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టేవారు.మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ (కార్మికుడు) వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని అంబేద్కర్ క్లుప్తంగా -"ప్యూన్ లేదు కనుక నీళ్ళు లేవు" అని వివరించాడు.డబ్బులు చెల్లించే స్తోమత వున్నా సేవలు అందిచేవాళ్ళు ముందుకు రాకపోవడం వలన (మంగలి మహార్లని, చాకలి వీరి బట్టలనూ ముట్టుకునేవారు కాదు) అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. అంబేద్కర్ తొమ్మిది సంవత్సరాల వయసులో మాసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి ఎడ్లబండి వాళ్ళు ఎవ్వరూ (అస్పృశ్యులని) ముందుకురాకపోతే, మసూర్ స్టేషన్ మాస్టర్ సహాయంతో బండివాడికి రెండింతలు కిరాయి ఇచ్చి బండివాడు వెనుక నడువగా అంబేద్కర్ సోదరులే సొంతగా బండి నడుపుకుని వెళ్లడం వంటి ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నాడుడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచనలు: యువతకు స్ఫూర్తిదాయకందేశంలోకి తీసుకువచ్చిన సామాజిక-ఆర్థిక మార్పుల కారణంగా అంబేద్కర్ గొప్ప గౌరవం ,గుర్తింపు పొందారు. ఆయన రాసిన అనేక రచనలు మరియు గ్రంథాలను ప్రభుత్వం ప్రచురించింది. వీటిలో భారతదేశంలో కులాలు (వాటి యంత్రాంగం, పుట్టుక మరియు అభివృద్ధి), హిందూ మతంలో చిక్కులు, బ్రిటిష్ ఇండియాలో ప్రాంతీయ ఆర్థిక పరిణామం, కుల నిర్మూలన, పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన తోపాటు మరెన్నో ఉన్నాయి. అంబేద్కర్ చట్టం, రాజకీయ శాస్త్రం మరియు ఆర్థిక శాస్త్రాలను బాగా నేర్చుకున్న వ్యక్తి అంతే కాకుండా ఒక తత్వవేత్త మరియు గొప్ప వక్త కూడా.అంబేద్కర్ కు నివాళిగా మరియు కుల వివక్షను తొలగించే ప్రక్రియలో ఆయన ఎదుర్కొన్న పోరాటాలు , కష్టాల గురించి యువ తరానికి అవగాహన కల్పించడానికి అనేక సినిమాలు మరియు నాటకాలు నిర్మించబడ్డాయి. ఆయన శౌర్యం మరియు పోరాటాలను ఇప్పటికీ పుస్తకాలు, నాటకాలు, సినిమాల మాధ్యమం ఇప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటుంది.అంబేద్కర్ జయంతిని జరుపుకోవడానికి గల కారణాలలో ఒకటి, ఈ రోజున డాక్టర్ అంబేద్కర్ వీరోచిత కార్యాలను గుర్తుచేసుకోవడం ద్వారా యువతకు ఇప్పటికీ ఆదర్శనీయంఅంబేద్కర్ జయంతి: డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ యొక్క అమర స్ఫూర్తికి నివాళి.తన జీవితంలో తొలినాళ్ల నుండే తనకు, తన కుటుంబానికి, తన కులానికి చెందిన వ్యక్తులకు వ్యతిరేకంగా వివక్షను చూసిన అంబేద్కర్, ప్రజల హక్కుల కోసం పోరాడటానికి సమాజంలో వారికి తగిన గౌరవం హక్కును కల్పించడానికి ఏదైనా చేయాలని నిశ్చయించుకు మహోన్నతమైన వ్యక్తి.బొంబాయి హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నప్పుడు అంబేద్కర్ అంటరానివారి అభ్యున్నతి మరియు అభ్యున్నతి కోసం ఒక సంస్థను స్థాపించారు. దేశంలోని దళిత సభ్యులపై జరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా సమాజంలోని ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన అనేక ఉద్యమాలు మరియు ఊరేగింపులకు ఆయన నాయకత్వం వహించారు. ఈ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడటానికి వారికి అవగాహన కల్పించడానికి ఆయన ప్రయత్నించారు. ప్రజా తాగునీటి వనరులను తెరవడం కోసం పోరాటంతో అంబేద్కర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు . దళితుల కోసం అనేక ఇతర హక్కుల కోసం పోరాడటానికి అనేక ఉద్యమాలను నిర్వహించారు. హిందూ దేవాలయాలలోకి దళితుల ప్రవేశ హక్కు కోసం పోరాడారు.దళిత సమాజానికి చెందిన అనేక మంది ఆయన లక్ష్యాన్ని అనుసరించారు. ఈ ప్రజల మద్దతుతో అంబేద్కర్ ఈ దిశలో గొప్ప విజయాన్ని సాధించారు. వెనుకబడిన తరగతికి చెందిన ప్రజలు ఇప్పటికీ ఆయనను తమ ఆదర్శంగా భావిస్తారు మరియు ఆయన సిద్ధాంతాలను స్వీకరించడానికి ప్రయత్నిస్తారు. ఈ ప్రజలు అంబేద్కర్ జయంతిని జరుపుకోవాల్సిన రోజుగా భావిస్తారు.అంబేద్కర్ జయంతి అనేది మన గొప్ప రాజకీయ నాయకుడి మంచి పనులను గుర్తుచేసుకునే రోజు, ఆయన ఒక చరిత్రకారుడు, ఉపాధ్యాయుడు, రచయిత, సంపాదకుడు మరియు వక్త కూడా. అన్నింటికంటే మించి, ఆయన ఒక గొప్ప ఆత్మ, ఆయన కేవలం ఉన్నతంగా, ప్రకాశించడమే కాకుండా, తన చుట్టూ ఉన్నవారికి వారు అర్హులైన వాటిని పొందడానికి కూడా సహాయం చేశాడు.అంబేద్కర్ తండ్రి మరియు పూర్వీకులు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యంలో పనిచేశారు.అయినప్పటికీ, వారి కులం కారణంగా వారిని అంటరానివారిగా పరిగణించారు. అతను పాఠశాలకు వెళ్ళినప్పటికీ, ఉన్నత కులాలకు చెందిన విద్యార్థులతో కూర్చోవడానికి అతనికి అనుమతి లేదు. దళిత తరగతికి చెందిన ఇతర పిల్లలతో పాటు, అతన్ని విడిగా కూర్చోబెట్టి, దారుణంగా చూశారు. అతని చుట్టూ ప్రతిచోటా వివక్ష ఉంది. పాఠశాలలో మరియు సాధారణంగా సమాజంలో ఈ వివక్ష అతను పెద్దయ్యాక దళితుల హక్కుల కోసం పనిచేయడానికి ప్రేరణనిచ్చింది.ఆ కాలంలోని ఓషో, ఒబామా వంటి అనేక మంది ప్రభావవంతమైన, విద్యావంతులైన వ్యక్తులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషిని, ఆయన ఆలోచనలను గుర్తించి ప్రశంసించారు.భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్రడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పిగా, సామాజిక సంస్కర్తగా, మరియు ఒక రాజకీయ నాయకుడిగా దేశం కోసం ఎంతో కృషి చేశారు. ఆయన రాజ్యాంగం యొక్క ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారు మరియు సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడారు. రొట్టె సురేష్ న్యాయకళశాల విద్యార్థి

## : కుక్కల దాడిలో 33 గొర్రె పిల్లలు మృతి



బుక్కరాయసముద్రం(జనం రిపోర్టర్) :గొర్రెలు మేపుకొని జీవనం సాగిస్తూ, ప్రధాన జీవనాధారంగా బ్రతుకుతున్న రైతు నీలారెడ్డిపల్లికి చెందిన నారబోయిన శివకి చెందిన 33 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో శనివారం మృతి చెందాయి. ఉదయాన్నే గొర్రె పిల్లలకు పాలు తాపించి, వాటిని ఒక గూడు లో వేసి గొర్రెలను మేపులకు తోలుకొని వెళ్లి, తిరిగి సాయంత్రం వచ్చేసరికి ఈ దారుణం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రైతు శివ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు. చూపరులకు ఈ ఘటన హృదయ విదారాకంగా మారింది. దాదాపుగా నాలుగు లక్షల మేరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమన ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

## ఇంటర్ ఫలితాలలో రాణించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



నార్పల (జనం రిపోర్టర్) :శనివారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం ప్రథమ సంవత్సరం విద్యార్థులు 113 మంది పరీక్ష రాయగా, అందులో 53 మంది ఉత్తీర్ణులయ్యారని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 70 మంది ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ బాలప్ప తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఈ. పునర్విక 433, కే.కీర్తన 427, బైపీసీ గ్రూపులో ఎస్. ఆశ 356 మార్కులతోను ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి. మోహన్ రెడ్డి 883, బైపీసీ గ్రూపులో సి. లహరి 918, సీఈసీ గ్రూపులో సి. సాయికుమార్ 927 మార్కులతో కళాశాల టాపర్లుగా రాణించారని తెలిపారు. వీరందరితో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## అత్యాచార బాధితురాలిని పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ





నార్పల (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో శుక్రవారం అత్యాచారానికి గురైన బాలికను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. నిందితుడిని ఫోక్సో చట్టం క్రింద అరెస్ట్ చేసినట్టు ఆమె తెలిపారు. మహిళల భద్రత విషయంలో తమ ప్రభుత్వం రాజీ పడబోమని స్పష్టం చేశారు. ముఖ్యం గా బాలికల పాఠశాలల వద్ద పోలీసు గస్తీ పెంచాలన్న ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థను మరింత కఠినంగా మార్చాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో యువకుడి అరెస్ట్



నార్పల(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో సంచలనం రేపిన మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో పోలీసులు యువకుడిని అనంతపురం - నార్పల మెయిన్ రోడ్డు ప్రక్కన గల సుబ్బయ్య ఫ్లాట్ సమీపంలో శనివారం అరెస్టు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. నిన్నటి రోజున నార్పల గ్రామంలోని క్రాసింగ్ సమీపంలో వున్న నేతాజీ స్కూల్ దగ్గర గల గొర్రెల షెడ్డు వద్ద ఒంటరిగా ఉన్న ఏడవ తరగతి చదువుతున్న ఓ మైనర్ బాలిక ని 26 సంవత్సరముల మండ్లీ మహేష్ అనే యువకుడు రేకుల షెడ్ రూమ్ లోనికి బలవంతముగా తీసుకొని పోయి అత్యాచారం చేసినాడు అని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. మైనర్ బాలిక ఆరోగ్యంగా ఉందని, నిందితుని మీద ఫోక్సో చట్టాన్ని నమోదు చేసామని డి.ఎస్.పి మీడియాకు తెలిపారు. ఎవ్వరు కూడా చిన్నపిల్లలను ఒంటరిగా ఎక్కడికి పంపరాదని, వారిని తెలిసిన వారి దగ్గర వదిలేసి పోవాలని, అలాగే ఈ కేసు ని చేదించడానికి సీసీ కెమెరాలు తమకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. సాధ్యమైనంతవరకు అందరూ కూడా తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఉంచుకోవాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్, పోలీసులు రే రాజు, చలపతి, కుమార్, సాకే హరి, సుంకన్న, హరినాథ్ రెడ్డి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంటిక్ ఏఐలో భారత్ టాప్!

### సొంతంగా తయారీపై కంపెనీల ఆసక్తి...

### డెలాయిట్ నివేదిక




న్యూఢిల్లీ: కృత్రిమ మేధకు సంబంధించి ఏజెంటిక్ ఏఐ వినియోగంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోంది. దేశీయంగా పలు వ్యాపార సంస్థలు దీనిపై మరింతగా దృష్టి పెడుతున్నాయి. దాదాపు 80 శాతం సంస్థలు తమ అవసరాల కోసం సొంతంగా ఏఐ ఏజెంట్లను తయారు చేసుకోవడంపై ఆసక్తిగా ఉన్నాయి. భారత్‌లో జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ వినియోగం తీరుతెన్నులపై డెలాయిట్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 80 శాతం భారతీయ సంస్థలు అటానమస్ ఏజెంట్లను తయారు చేసుకునే అవకాశాలను పరిశీలిస్తున్నాయి. ఏజెంటిక్ ఏఐ విషయంలో గణనీయంగా మార్పులు చోటు చేసుకోవడాన్ని ఇది సూచిస్తోందని నివేదిక పేర్కొంది. 70 శాతం కంపెనీలు జెన్‌ఏఐని ఆటోమేషన్ కోసం ఉపయోగించుకోవడంపై ఆసక్తి కనపర్చగా, సగానికి పైగా కంపెనీలు దాదాపు పది జెన్‌ఏఐ ప్రయోగాలు నిర్వహిస్తున్నాయి. మనిషి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేకుండా, స్వతంత్రంగా నిర్దిష్ట పనులను పూర్తి చేసేందుకు ఉపయోగపడే ఏఐ సిస్టమ్‌లను అటానమస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తారు. వివిధ పనులు, ప్రక్రియలను ఆటోమేట్ చేసేందుకు వీటిని వినియోగించుకునే విధానాన్ని ఏజెంటిక్ ఏఐగా పరిగణిస్తారు. ఈ సాంకేతికతపై ఆసక్తి పెరుగుతుండటమనేది .. కొత్త ఆవిష్కరణలు, సామర్థ్యాలను మెరుగుపర్చుకునేందుకు కంపెనీలు ఏఐని ఉపయోగించుకునే విధానంలో వస్తున్న మార్పులను సూచిస్తోందని నివేదిక పేర్కొంది.

**సవాళ్లూ ఉన్నాయి..**

ఏఐ వినియోగం పెరుగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లూ ఉంటున్నాయి. తప్పిదాలు (36 శాతం), పక్షపాతం (30 శాతం), డేటా నాణ్యత (30 శాతం)లాంటివి భారీ స్థాయిలో వినియోగానికి సమస్యగా ఉంటున్నాయి. వెంటనే వినియోగించుకోవడానికి వీలుగా ఉండే రెడీమేడ్ ఏఐని ఎక్కువగా కంపెనీలు ఎంచుకుంటూ ఉండటంతో అవసరాలకు తగ్గట్లుగా వాటిలో పెద్దగా మార్పులు, చేర్పులు చేయడానికి అవకాశాలు ఉండటం లేదు. పైపెచ్చు కొన్నాళ్లకు కొరగాకుండా పోయేలా ఉంటున్నాయి. తాము ప్రస్తుతం ఉపయోగిస్తున్న సొల్యూషన్స్ రెండేళ్లలోపే పనికి రాకుండా పోయే అవకాశం ఉందని 28 శాతం కంపెనీలు భావిస్తున్నాయి.

**ఆశాభావంతో కంపెనీలు..**

ఏఐని విస్తృతంగా వినియోగించుకోవడంపై సవాళ్లు నెలకొన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో వాటిని అధిగమించగలమని దేశీ కంపెనీలు ఆశాభావంతో ఉన్నాయి. ఎప్పటికప్పుడు వేగంగా మారిపోతున్న ఈ రంగంలో వృద్ధి చెందేందుకు, అగ్రస్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారత్ మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుందని, కొత్త ఆవిష్కరణలపై మరింతగా దృష్టి పెట్టాల్సి ఉంటుందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ మౌమితా సర్కార్ తెలిపారు.

కొన్ని దేశీ సంస్థలు సొంతంగా తయారు చేసుకోవడం కాకుండా ఏఐ సొల్యూషన్స్‌ను కొనుక్కోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో అవసరాలకు అనుగుణంగా మల్చుకోగలిగేలా వాటిని తీర్చిదిద్దాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏఐ పురోగమనంలో ముందంజలో ఉండేందుకు, దీర్ఘకాలంలో అధిక ప్రయోజనాలను పొందేందుకు, పరిస్థితులకు తగ్గట్లుగా మల్చుకోగలిగే ఆవిష్కరణలపై దృష్టి పెట్టాల్సి ఉంటుందని సర్కార్ చెప్పారు. ఇటు వినియోగం వేగవంతం కావడం అటు దీర్ఘకాలంలో నిలబడగలిగే వ్యూహాలను అమలు చేయడం మధ్య సమతూకం పాటించడమే ఏఐపై పెట్టుబడులకు కీలకమని వివరించారు.



# అసలేంటి జీబ్లీ స్టైల్..
# ఎందుకు సోషల్ మీడియా దీంతో నిండిపోతోంది?

: ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా జీబ్లీ స్టైల్ ఫొటోలే దర్శనమిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి ఏ ప్లాట్‌ఫామ్ ఓపెన్ చేసినా, యూజర్ల ఫీడ్‌లు ఈ యానిమేటెడ్ చిత్రాలతో నిండిపోతున్నాయి. ఇది ఇప్పుడు నెటిజన్లను బాగా ఆకర్షిస్తున్న సరికొత్త ట్రెండ్‌గా మారింది.ఓపెన్ ఏఐ సంస్థ ఇటీవల తమ చాట్‌జీపీటీలో జీబ్లీ స్టూడియో ఫీచర్‌ను ప్రవేశపెట్టడంతో ఈ ట్రెండ్ మరింత ఊపందుకుంది. నెటిజన్లు ఈ సదుపాయాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దేశాధినేతలు, ప్రముఖ నాయకుల చిత్రాలకు యానిమేషన్ రూపాన్నిస్తూ, వాటిని కార్టూన్ తరహా ఫొటోలుగా మారుస్తున్నారు. ఈ ఫీచర్‌ను ఉపయోగించి మీరు కూడా ఎలాంటి సభ్యత్వం లేకుండా ఉచితంగా ఇటువంటి ఇమేజ్‌లను క్రియేట్ చేసుకోవచ్చు.ఓపెన్ ఏఐ మొదట్లో ఈ జీబ్లీ ఫీచర్‌ను ఉచితంగా అందించింది. అయితే, ఒక్కసారిగా వినియోగం పెరగడంతో తమ జీపీయూపై అధిక భారం పడుతోందని భావించి, దీనిపై పరిమితులు విధించింది. ప్రస్తుతం రోజుకు కేవలం మూడు ఫొటోలను మాత్రమే ఉచితంగా యానిమేషన్ రూపంలో మార్చే అవకాశం కల్పిస్తోంది. అయితే, చాట్‌జీపీటీ ప్లస్, ప్రో, టీమ్ సబ్‌స్క్రైబర్‌లకు మాత్రం ఈ సదుపాయం ఉచితంగా అందుబాటులో ఉంది.చాట్‌జీపీటీ లేటెస్ట్ వెర్షన్‌లోకి వెళ్లి, మీకు కావలసిన ఇమేజ్‌ను "జీబ్లీపై" అని లేదా "జీబ్లీ థీమ్‌లోకి మార్చమని" ప్రాంప్ట్ ఇస్తే, వెంటనే ఆ ఇమేజ్‌ను జీబ్లీ స్టైల్‌లోకి మార్చి మీకు అందిస్తుంది. ఈ ట్రెండ్ విస్తృత ప్రజాదరణను గమనించిన ఇతర ఏఐ ప్లాట్‌ఫార్మ్‌లు కూడా ఇదే విధమైన సదుపాయాన్ని అందిస్తున్నాయి. గూగుల్ ఏఐ ప్లాట్‌ఫామ్ జెమినీ సహాయంతో మీరు ఉచితంగా అపరిమిత సంఖ్యలో జీబ్లీ ఇమేజ్‌లను రూపొందించవచ్చు. జెమినీ ఏఐ ప్లాట్‌ఫామ్‌లో లాగిన్ అయిన తర్వాత, చాట్ బాక్స్‌లోకి వెళ్లి మీరు ఏ ఇమేజ్‌ని క్రియేట్ చేయాలనుకుంటున్నారో దాని గురించి క్లుప్తంగా ప్రాంప్ట్ ఇవ్వండి. తర్వాత "జీబ్లీ స్టైల్ ఇమేజ్‌ని రూపొందించమని" ఆదేశించండి. అంతే, క్షణాల్లో మీ ముందు జీబ్లీ తరహా చిత్రాలు ప్రత్యక్షమవుతాయి. దీని ద్వారా మీరు ఎన్ని ఫొటోలైనా ఉచితంగా క్రియేట్ చేసుకోవచ్చు.

ఎక్స్‌కు చెందిన ఏఐ ప్లాట్‌ఫార్మ్ గ్రోక్‌లో లాగిన్ అయిన తర్వాత, ఇమేజ్ ఆప్షన్‌ను ఉపయోగించి మీకు నచ్చిన ఫొటోను ఎంచుకుని అప్‌లోడ్ చేయాలి. తర్వాత "జీబ్లీ ఫై దిస్ ఇమేజ్" అని చిన్న ప్రాంప్ట్ ఇస్తే చాలు.

గ్రోక్ వెంటనే ఆ ఫొటోను యానిమేట్ చేసి మీకు అందిస్తుంది. ప్రస్తుతం ఈ ప్లాట్‌ఫార్మ్ మనం స్వయంగా ఫొటోను అందిస్తేనే దానిని యానిమేట్ చేసి పంపుతోంది. ఈ విధంగా, వివిధ ఏఐ ప్లాట్‌ఫార్మ్‌లను ఉపయోగించి మీరు కూడా మీ సాధారణ ఫొటోలకు జీబ్లీ స్టూడియో ప్రత్యేకమైన కార్టూన్ టచ్‌ని ఉచితంగా ఇవ్వవచ్చు.






# తక్కువ ధరలో 7 సీటర్ కార్లు..
# ఫీచర్లు, సేఫ్టీలో ఏ మాత్రం తగ్గేదే లే!

: భారతదేశంలో ప్రస్తుతం SUV లకు డిమాండ్ పెరుగుతోంది. కానీ చాలా కార్లలో 5 సీటర్ ఆప్షన్ మాత్రమే వస్తోంది. దీంతో పెద్ద కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. మీరు ఎక్కువ మందితో కలిసి ప్రయాణం చేయాలనుకుంటే 7 సీటర్ కారు కొనడం ఉత్తమం. ఈ కార్లను MPV (మల్టీ పర్పస్ వెహికల్) అని కూడా అంటారు. అంటే వీటిని అనేక సందర్భాల్లో ఉపయోగించవచ్చు. ఇక్కడ భారతదేశంలో లభించే 4 చౌకైన 7 సీటర్ కార్ల గురించి తెలుసుకుందాం.

1. మారుతి ఎర్టిగా

అత్యంత విజయవంతమైన, ఎక్కువ డిమాండ్ ఉన్న MPV లలో మారుతి ఎర్టిగా ఒకటి. ఇది పెట్రోల్, CNG ట్రిమ్‌లలో అందుబాటులో ఉంది. ఈ కారులో 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది 101.6 bhp పవర్, 136.8 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ లేదా 6-స్పీడ్ ఆటోమేటిక్ టార్క్ కన్వర్టర్‌తో జతచేయబడి ఉంటుంది. ఎర్టిగాలో 7-ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 6-స్పీకర్ మ్యూజిక్ సిస్టమ్, USB ఛార్జర్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే వంటి ఫీచర్లు ఉన్నాయి. సేఫ్టీ కోసం నాలుగు ఎయిర్‌బ్యాగ్‌లు, హిల్ హోల్డ్ అసిస్ట్, EBD తో కూడిన ABS, రియర్ పార్కింగ్ సెన్సార్లు, కెమెరా వంటి ఫీచర్లు ఉన్నాయి. మారుతి ఎర్టిగా బేస్ మోడల్ ధర రూ.8.84 లక్షల నుండి ప్రారంభమవుతుంది.. టాప్ మోడల్ ధర రూ. 13.13 లక్షల(ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది.

2. రెనాల్ట్ ట్రైబర్

ట్రైబర్ మార్కెట్లో అత్యంత చౌకైన 7 సీటర్ కారు. ఇందులో 999cc న్యాచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది 71 bhp పవర్, 96 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ వాహనం మాన్యువల్ , AMT అనే రెండు ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లలో లభిస్తుంది. ట్రైబర్‌లో 625 లీటర్ల బూట్ స్పేస్ ఉంది. ఇందులో 7-ఇంచుల TFT ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, 8-అంగుళాల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, ఆర్మ్‌రెస్ట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. సేఫ్టీ కోసం 4 ఎయిర్‌బ్యాగ్‌లు, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, హిల్ స్టార్ట్ అసిస్ట్, EBD, ESP తో కూడిన ABS వంటి ఫీచర్లు ఉన్నాయి. రెనాల్ట్ ట్రైబర్ బేస్ మోడల్ ధర రూ.6.10 లక్షల నుండి ప్రారంభమవుతుంది.. టాప్ మోడల్ ధర రూ.9.02 లక్షల వరకు ఉంటుంది (సగటు ఎక్స్-షోరూమ్).

3. కియా కారెన్స్

కియా కారెన్స్ ఒక ప్రసిద్ధ MPV. ఇది 1.5-లీటర్ పెట్రోల్ NA, 1.5-లీటర్ పెట్రోల్ టర్బో, 1.5-లీటర్ డీజిల్ ఇంజన్ ఆప్షన్‌లతో అందుబాటులో ఉంది. ఇది 10.25-ఇంచుల స్క్రీన్‌లు (ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ కోసం), సింగిల్-పానల్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వన్-టచ్ సెకండ్-రో సీట్లు, ఎయిర్ ప్యూరిఫైయర్ వంటి అనేక ఫీచర్లతో నిండి ఉంది. ఇది 6, 7 సీటర్ ఆప్షన్‌లలో లభిస్తుంది. కియా MPV 6 ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, డ్యూయల్ డాష్‌క్యామ్, ఫ్రంట్, రియర్ పార్కింగ్ సెన్సార్లు, డిస్క్ బ్రేక్‌లతో వస్తుంది. కియా కారెన్స్ బేస్ మోడల్ ధర రూ. 10.60 లక్షల నుండి ప్రారంభమవుతుంది. టాప్ మోడల్ ధర రూ. 19.70 లక్షల వరకు ఉంటుంది .

4. మహీంద్రా బొలెరో నియో

బొలెరో నియో కూడా ఒక అద్భుతమైన 7 సీటర్ కారు. ఇందులో 3.5-ఇంచుల LCD తో కూడిన ట్విన్-పాడ్ అనలాగ్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, స్పీకర్ మ్యూజిక్ సిస్టమ్‌తో 7-ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, ఎకో డ్రైవ్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్, ముందు , రెండవ వరుసలో ఆర్మ్‌రెస్ట్‌లు ఉన్నాయి. సేఫ్టీ కోసం ABS తో కూడిన EBD, కార్నర్ బ్రేకింగ్ కంట్రోల్ , రివర్స్ పార్కింగ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. బొలెరో నియోలో 1,493 CC డీజిల్ ఇంజన్ ఉంటుంది. ఇది 72 bhp పవర్, 260 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. మహీంద్రా బొలెరో నియో బేస్ మోడల్ ధర రూ.9.95 లక్షల నుండి ప్రారంభమవుతుంది. టాప్ మోడల్ ధర రూ. 12.16 లక్షల వరకు ఉంటుంది.



# వాట్సాప్‌లో కొత్త ఫీచర్.. ఇన్‌స్టాగ్రామ్ పని అయిపోయినట్లేగా!



: ప్రస్తుతం ఎక్కువగా వాడే సోషల్ మీడియా యాప్స్‌లో వాట్సాప్ ఒకటి. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు చాలా మంది వాట్సాప్ వాడుతున్నారు. నిజానికి చాలా ఆఫీసుల వర్క్‌లు కూడా ఇందులోనే జరుగుతాయి. అసలు వాట్సాప్ పనిచేయకపోతే మాత్రం ప్రపంచమే ఆగిపోతుంది. ఈ మెసేజింగ్ యాప్ వల్ల చాలా ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ప్రతీ విషయాన్ని కొన్ని సెకన్లలోనే చేరవేస్తుంటారు. అయితే వినియోగదారులకు ఉపయోగపడే విధంగానే మెటా ఎప్పటికప్పుడూ కొత్త ఫీచర్లను తీసుకొస్తుంది. ఇప్పటి వరకు ఎన్నో కొత్త ఫీచర్లను తీసుకొస్తుంది. కొత్త కొత్త ఫీచర్లు మెటా తీసుకురావడంతో వాట్సాప్ వాడే వారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరుగుతుంది. పిల్లల స్కూల్ రిపోర్ట్స్, ఆఫీస్ వర్క్ ఇలా అన్ని కూడా ఇందులోనే ఉన్నాయి. అయితే ప్రస్తుతం చాలా మంది ఇన్‌స్టా వాడుతున్నారు. ఇందులోని రీల్స్‌కి బాగా ఎడిక్ట్ అయ్యారు. దీనికోసమే ఎక్కువగా వాడుతున్నారు. అయితే మెటా వాట్సాప్‌లో ఓ సరికొత్త ఫీచర్‌ను తీసుకురానుంది. ఈ ఫీచర్ కనుక వస్తే మాత్రం తప్పకుండా ఇన్‌స్టాగ్రామ్ పని అయిపోయినట్లే. ఇంతకీ ఆ కొత్త ఫీచర్ ఏంటి? పూర్తి వివరాలు మీకు తెలియాలంటే ఈ స్టోరీలో చదవాల్సిందే. వాట్సాప్‌లో అన్ని ఫీచర్లు కూడా ఉన్నాయి. కానీ రీల్స్ చూసే అవకాశం అయితే లేదు. దీనివల్ల చాలా మంది యువత ఇన్‌స్టాగ్రామ్‌పై చూపించినంత మక్కువ వాట్సాప్‌పై చూపించడం లేదు. దీంతో మెటా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలా రీల్స్ వస్తాయో.. వాట్సాప్‌లో కూడా రీల్స్ వచ్చే ఆప్షన్‌ను పెట్టనుంది. దీనివల్ల వాట్సాప్ వాడే వారి సంఖ్య పెరుగుతుంది. ప్రపంచంలో నేడు రీల్స్ గొప్ప ప్రాచుర్యం సంతరించుకుంది. ఎక్కడ చూసినా కూడా వీటినే వాడుతున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా వీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో మెటా వాట్సాప్‌లో కూడా రీల్స్ తీసుకురావాలని భావిస్తోంది. ఈ ప్రపంచంలో మొత్తం 3.5 బిలియన్లకు పైగా ప్రజలు వాట్సాప్‌ను వాడుతున్నారు. వాయిస్, వీడియో కాల్స్ కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే ఇంకా యూజర్లను ఆకర్షించేందుకు మెటా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎక్కడా చూసినా కూడా రీల్స్ కనిపిస్తున్నాయి. చాలా మంది రీల్స్ చేస్తూ బయట కనిపిస్తున్నారు. ఇందు కోసమే మెటా వాట్స్సాలోకి రీల్స్ అనే కొత్త ఆప్షన్‌ను తీసుకురానుంది. మీ మొబైల్‌లో ఈ ఫీచర్‌ను ఈజీగా పెట్టుకోవచ్చు. దీంతో మీరు ఇన్‌స్టాగ్రామ్‌లో కాకుండా వాట్సాప్‌లోనే రీల్స్ చూడవచ్చు. అయితే మీ మొబైల్‌లో ఈ ఫీచర్‌ను యాడ్ చేసుకోవడం ఎలాగో చూద్దాం. వాట్సాప్‌లో రీల్స్ మీకు రావాలంటే ముందుగా కొన్ని అప్లికేషన్లు మార్చుకోవాలి. స్క్రీన్‌పై కనిపించే మెటా చిహ్నం సెలెక్ట్ చేసుకోవాలి. ఇందులో ఆండ్రాయిడ్, ఐఓఎస్ మెటా ఐకాన్ స్థానం డిఫరెంట్‌గా ఉంటాయి. వీటిపై క్లిక్ చేస్తే కొత్త పేజీ, యూజర్ ఇంటర్ ఫేస్ కనిపిస్తుంది. ఇందులో మీరు షో మై రీల్స్ అనే ఆప్షన్ ఎంచుకుంటే చాలు. మీకు డైలీ వాట్సాప్‌లో రీల్స్ కనిపిస్తాయి. మీకు ఇక ఇన్‌స్టాగ్రామ్‌లోకి వెళ్లక్కర్లేదు.







వాట్సాప్‌లో కొత్త ఫీచర్..
ఇన్‌స్టాగ్రామ్ పని అయిపోయినట్లేగా!

: ప్రస్తుతం ఎక్కువగా వాడే సోషల్ మీడియా యాప్స్‌లో వాట్సాప్ ఒకటి. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు చాలా మంది వాట్సాప్ వాడుతున్నారు. నిజానికి చాలా ఆఫీసుల వర్క్‌లు కూడా ఇందులోనే జరుగుతాయి. అసలు వాట్సాప్ పనిచేయకపోతే మాత్రం ప్రపంచమే ఆగి పోతుంది. ఈ మెసేజింగ్ యాప్ వల్ల చాలా ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ప్రతీ విషయాన్ని కొన్ని సెకన్లలోనే చేరవేస్తుంటారు. అయితే వినియోగదారులకు ఉపయోగపడే విధంగానే మెటా ఎప్పటికప్పుడూ కొత్త ఫీచర్లను తీసుకొస్తుంది. ఇప్పటి వరకు ఎన్నో కొత్త ఫీచర్లను తీసుకొస్తుంది. కొత్త కొత్త ఫీచర్లు మెటా తీసుకురావడంతో వాట్సాప్ వాడే వారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరుగుతుంది. పిల్లల స్కూల్ రిపోర్ట్స్, ఆఫీస్ వర్క్ ఇలా అన్ని కూడా ఇందులోనే ఉన్నాయి. అయితే ప్రస్తుతం చాలా మంది ఇన్‌స్టా వాడుతున్నారు. ఇందులోని రీల్స్‌కి బాగా ఎడిక్ట్ అయ్యారు. దీనికోసమే ఎక్కువగా వాడుతున్నారు. అయితే మెటా వాట్సాప్‌లో ఓ సరికొత్త ఫీచర్‌ను తీసుకురానుంది. ఈ ఫీచర్ కనుక వస్తే మాత్రం తప్పకుండా ఇన్‌స్టాగ్రామ్ పని అయిపోయినట్లే. ఇంతకీ ఆ కొత్త ఫీచర్ ఏంటి? పూర్తి వివరాలు మీకు తెలియాలంటే ఈ స్టోరీలో చదవాల్సిందే.




**అంతరిక్షంలో చెత్త కుప్పలు..45,000 వ్యర్థాలతో భూమి చుట్టూ చిక్కుకున్న ముప్పు!**


వాట్సాప్‌లో అన్ని ఫీచర్లు కూడా ఉన్నాయి. కానీ రీల్స్ చూసే అవకాశం అయితే లేదు. దీనివల్ల చాలా మంది యువత ఇన్‌స్టాగ్రామ్‌పై చూపించినంత మక్కువ వాట్సాప్‌పై చూపించడం లేదు. దీంతో మెటా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలా రీల్స్ వస్తాయో.. వాట్సాప్‌లో కూడా రీల్స్ వచ్చే ఆప్షన్‌ను పెట్టనుంది. దీనివల్ల వాట్సాప్ వాడే వారి సంఖ్య పెరుగుతుంది. ప్రపంచంలో నేడు రీల్స్ గొప్ప ప్రాచుర్యం సంతరించుకుంది. ఎక్కడ చూసినా కూడా వీటినే వాడుతున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా వీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో మెటా వాట్సాప్‌లో కూడా రీల్స్ తీసుకురావాలని భావిస్తోంది. ఈ ప్రపంచంలో మొత్తం 3.5 బిలియన్లకు పైగా ప్రజలు వాట్సాప్‌ను వాడుతున్నారు. వాయిస్, వీడియో కాల్స్ కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే ఇంకా యూజర్లను ఆకర్షించేందుకు మెటా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎక్కడా చూసినా కూడా రీల్స్ కనిపిస్తున్నాయి. చాలా మంది రీల్స్ చేస్తూ బయట కనిపిస్తున్నారు. ఇందు కోసమే మెటా వాట్స్సాలోకి రీల్స్ అనే కొత్త ఆప్షన్‌ను తీసుకురానుంది. మీ మొబైల్‌లో ఈ ఫీచర్‌ను ఈజీగా పెట్టుకోవచ్చు. దీంతో మీరు ఇన్‌స్టాగ్రామ్‌లో కాకుండా వాట్సాప్‌లోనే రీల్స్ చూడవచ్చు. అయితే మీ మొబైల్‌లో ఈ ఫీచర్‌ను యాడ్ చేసుకోవడం ఎలాగో చూద్దాం. వాట్సాప్‌లో రీల్స్ మీకు రావాలంటే ముందుగా కొన్ని అప్లికేషన్లు మార్చుకోవాలి. స్క్రీన్‌పై కనిపించే మెటా చిహ్నం సెలెక్ట్ చేసుకోవాలి. ఇందులో ఆండ్రాయిడ్, ఐఓఎస్ మెటా ఐకాన్ స్థానం డిఫరెంట్‌గా ఉంటాయి. వీటిపై క్లిక్ చేస్తే కొత్త పేజీ, యూజర్ ఇంటర్ ఫేస్ కనిపిస్తుంది. ఇందులో మీరు షో మై రీల్స్ అనే ఆప్షన్ ఎంచుకుంటే చాలు. మీకు డైలీ వాట్సాప్‌లో రీల్స్ కనిపిస్తాయి. మీకు ఇక ఇన్‌స్టాగ్రామ్‌లోకి వెళ్లక్కర్లేదు.


EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com